# సాయంత్రం

గొల్లపూడి రాజ్యలక్ష్మి

ట్రాఫిక్ సిగ్నల్ చూసి ఆగిపోయాడు శశాంక.

''సాయంత్రాలు ఎక్కడికెళ్లాలన్నా ఇదొక పెద్ద తలనొప్పి అయింది'' అంది లాలిత్య, ముందు వరుసగా ఆగివున్న వాహనాల్ని చూసి విసుగ్గా.

వెనక్కి తిరిగి ఏదో అనబోయిన శశాంక దృష్టిని కాస్తదూరంలో కన్పించిన బేనర్ ఆకర్షించింది. భృకుటి ముడిచి రెండుక్షణాలు ఏదో ఆలోచించాడు. కాస్సేపటికి గ్రీన్‌సిగ్నల్ వచ్చి కదలిక వచ్చింది. నత్తలా కదులుతున్న వాహనాల్ని చూస్తూ – ''ఆదివారం కూడా ఇంత ట్రాఫిక్ ఏమిటో! ఇలా అయితే లాభంలేదు. మనం టైముకు చేరలేం'' అంది లాలిత్య.

''వూరికే టెన్షన్ పడకు! వెధవ సిని మాకోసం!'' అన్నాడు శశాంక.



“షో మొదలైతే నాకు చూడాలనిపించదు. మధుతో హస్కులేసుకుని కూర్చుని నువ్వు కదిలితేనా?” అంది సాధింపుగా. మరో పది నిమిషాలకి ట్రాఫిక్ క్లియరయింది.

“ఇదేమిటి? ఇటెక్కడికి?” అనడిగింది లాలిత్య, మలుపు తిరిగి స్కూటర్ మరోదారిన పోవటం గమనించి ఆశ్చర్యంగా.

“చూస్తావుగా! ఈ సాయంత్రం వెరైటీగా వుంటుందని మాత్రం చెప్పగలను” అన్నాడు నవ్వుతూ. కళాసదన్ ముందు బండి ఆపాడు శశాంక.

అప్పుడు చూసింది లాలిత్య – అక్కడ కట్టి వున్న బేనర్.

‘ప్రముఖ రచయిత శ్రీ సంకర్షణ గారికి సన్మానం. పురప్రముఖులు – సాహితీబంధు శ్రీ దయానంద గారిచే పుస్తకావిష్కరణ. సాహితీ ప్రియులందరికీ ఆహ్వానం!’ అని వుంది. ఇద్దరూ లోపలికెళ్లారు. అప్పటికే సభ ప్రారంభమైంది. రచయితకు సన్మానపత్రం చదువుతున్నారు. జనంతో దాదాపుగా హాలు నిండింది.

“శ్రీ సంకర్షణ గారి రచనలు సాహిత్య వినువీధిలో కరదీపికలు. చిరకాలం మనసుల్లో నిలిచిపోయే ఉత్తమ కథాఖండికలు. ఆయన స్పృశించని అంశం లేదు. ఒకటా.. రెండా? ఎన్నో కథాకుసుమాలు. ఉదాహరణకు ‘చీపురుకట్ట’ కథ. సమాజంలో పాతుకుపోయిన మూఢాచారాల మురికిని ఎలా వదల్చాలో చక్కగా సునిశిత హాస్యాన్ని మేళవించి రచించారు. అలాగే ‘ఎక్కడికీ పరుగు?’ అనే కథ మరో ఆణిముత్యం. నిజజీవితంలో మనిషి అనుక్షణం పడే తపన.... ఆరాటం... టెన్షన్... పరుగు! ఆ పరుగు ప్రవాహంలో కొట్టుకుపోతూ ఏం పోగొట్టుకుంటున్నాడో ప్రతి పాఠకుడ్నీ ఆలోచించేలా చేస్తుంది. అంతేకాదు. ఈ కథల సంపుటిలోని కథలన్నీ సమాజంలోని వివిధ సమస్యల్ని స్పృశించేవే!” అంటూ ఓ వక్త ప్రశంసించాడు. మరో ఇద్దరు కథల్నీ – కథకుడ్నీ వారి గొప్పతనాన్నీ అభివర్ణిస్తూ ప్రసంగించారు.

తర్వాత రచయితకు సన్మానం – ఆ తర్వాత పుస్తకావిష్కరణ జరిగింది. ఆఖరున రచయిత శ్రీ సంకర్షణ గారి ప్రసంగం మొదలైంది.

“సభకు నమస్కారం! ఈనాడు ఇలా మిమ్మల్నందర్నీ – ముఖ్యంగా ఇంతమంది సాహితీప్రియుల్ని కలుసుకుని నా మనసులోని మాట చెప్పుకోవటానికి అవకాశం కల్పించిన ఈ సభా నిర్వాహకులకూ, వేదికపై వున్న పెద్దలకూ, నాకీ గౌరవాన్ని కల్పించిన సహృదయులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

‘నానృషిఃకురుతేకావ్యం’ అన్నారు. రుషి కానివాడు కవి కాలేడు. కావ్యం రాయలేడు అని అర్థం. ఈ ప్రపంచంలోని సుఖదుఃఖాల్ని తామరాకు మీది నీటిబొట్టులా నిమిత్తమాత్రంగా భావించి రాయటం అన్నది అంత తేలికైన విషయమా? అసలు ఏ అనుభవానికైనా స్పందించి, ఏ సమస్యలోనైనా చొరబడి దాన్ని అనుభవించి రాస్తే అది సజీవంగా వుంటుందని నా అభిప్రాయం. ఒక రచన ప్రయోజనం దాన్ని చదివి వదలక ఆలోచనలతో వెంటాడి మనలో కొత్తకోణాల్ని ఆవిష్కరించడమే. నా రచనలలో కొద్దోగొప్పో ఆ శక్తి వుందనే అనుకుంటున్నాను. ఎందుకింత నమ్మకంగా చెప్తున్నానంటే, నా పాఠకాభిమానుల నుంచి వచ్చిన ఉత్తరాలను బట్టి...”

“స్వోత్కర్ష అంటే ఇదేనేమో!” అంది లాలిత్య.

“ఆత్మవిశ్వాసం కావొచ్చుగా!” అన్నాడు శశాంక.

“అదే కొంచెం ఎక్కువైందేమో!”

“ష్.. ఆయనేదో చెప్తున్నాడు, విను!”

“నన్ను చాలామంది అడుగుతూంటారు. ‘అసలు కథ ఎలా రాయాలి? ఎలా రాస్తే పత్రికలు పబ్లిష్ చేస్తాయి?’ అని. ‘ఏదేనా రికమండేషన్ వుండాలా?’ అని కూడా అడిగారు. నేను చెబుతూంటాను – ‘ఎలా రాసినా ఫర్వాలేదు... కానీ దాంట్లో ‘విషయం’ అంటూ ఒకటి ఉండాలి!’ అని. నిజం చెప్పాలంటే కథ రాయటానికి పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒక చిన్న సంఘటనని తీసుకుని అందంగా, చమత్కారంగా ప్రజంట్ చేయొచ్చు. దీనికి పెద్దగా టెక్నిక్ అవసరం లేదు. రాయాలన్న తపన వుంటే చాలు. మనం ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంతగా మన భాష మెరుగుపడి శిల్పం దానంతటదే వస్తుంది. ఇంకపోతే పత్రికల్లో ప్రచురించటం సంగతి... మారుతున్న కాల పరిస్థితుల్ని బట్టి అవి కొత్తదనాన్ని ఆహ్వానిస్తూ పాఠకుల్ని పత్రిక కొనేలా చేయటానికి ఏవేవో పద్ధతుల్ని ప్రయోగిస్తుంటాయి. ఒకో పత్రికది ఒక్కోవైఖరి. అది మనం గమనించాలి. మనం పది రాళ్ళు లక్ష్యంవైపు విసురుతాం. అన్నీ తగలవ్. కొన్ని పడిపోతాయి తప్పదు. ఓ నిజం చెప్పనా? రీసెంట్‌గా నేను పంపిన నా కథ తిరిగొచ్చింది. ‘టూ లెంగ్త్’ అంటూ. అంతమాత్రాన మనలో టాలెంట్ లేదని దిగాలుపడిపోనక్కర్లేదు. పట్టుదలతో ప్రయత్నించడం, గెలవాలనే మనస్తత్వం వుండటం ముఖ్యం.”

‘నానృషిఃకురుతే కావ్యం’ అన్నారు. రుషి కానివాడు కవి కాలేడు. కావ్యం రాయలేడు అని అర్థం. ఈ ప్రపంచంలోని సుఖ దుఃఖాల్ని తామరాకు మీది నీటిబొట్టులా నిమిత్తమాత్రంగా భావించి రాయటం అన్నది అంత తేలికైన విషయమా?

“ఇవేం కొత్త విషయాలు కావే! ఎంతోమంది ఎన్నోసార్లు చెప్తున్నవే!” అంది కాస్త విసుగ్గా లాలిత్య.

“నీకూ – నాకూ కొత్త విషయం కాకపోవచ్చు. కానీ కొత్తగా రచనలు చేయాలనుకునేవాళ్లకు... ఇది టానిక్ లాంటిది!” అన్నాడు శశాంక.

“అబ్బా! అదా విషయం... నువ్వీమధ్య రాత్రిళ్లు మేలుకుని తెగ రాసిపారేస్తున్నావ్! ఏమిటా అనుకున్నాను... ఇదన్నమాట!” అంది నవ్వుతూ.

“ష్... కాస్త నెమ్మదిగా మాట్లాడు. అందరూ మనల్నే చూస్తున్నారు”.

“చూడనీయ్... ‘ముచ్చటైన జంట’ అనుకుంటున్నారేమో!”

“దాంతోపాటు కాస్త సభ్యత, సభామర్యాద వుంటే బావుండు అని కూడా అనుకుంటున్నారేమో!”

“నిన్నూ..!” అంటూ కోపంగా చూసింది.

“నన్ను కాదు... అదిగో ఆయనేదో ఇంకా చెప్తున్నాడు. విందాం...”

ఇద్దరూ మళ్లీ శ్రోతలయ్యారు.

“ఈ సమాజాన్ని నేటి సాహిత్యం ఎటు తీసుకుపోతోంది? అత్యున్నతికా? అధోగతికా?” అని ప్రశ్నించి రెండు క్షణాలు ఆగి “దీనికి జవాబు పాఠకుడి ప్రతిస్పందనే. అయితే మనిషి బలహీనతల్ని తెల్సిన రచయిత ఆ దిశగా మరింత ప్రోత్సహించి మానసికంగా దిగజార్చకూడదు. ఎప్పుడూ కూడా ఆలోచనల్లో నూతన కోణాల్ని ఆవిష్కరించేలా చేయడం రచయిత బాధ్యత. సమస్య ఒకటే అయినా దానికి పరిష్కారాలెన్నో. దేముడు ఒక్కటే... రూపాలెన్నో.. మనుషులంతా ఒక్కటే, మనస్తత్వాలెన్నో. ఈ సృష్టిలో ‘కాదేదీ కవితకనర్హం’ అన్నారు మహాకవి. తప్పనిసరిగా ఇదే రాయాలి... ఇలాగే వుండాలి. అన్న సిద్ధాంతాలేవీ లేవు. అయితే ఈమధ్య సమాజంలో చాపకింద నీరులా వచ్చి విస్తరిల్లుతున్న మార్పులు సమాజ హితం కోరుకునేవాళ్లకు మింగుడుపడనివి. ప్రేమ, సెక్స్... హింస, రౌడీయిజం.. ఇలా అనేక దుష్టశక్తులు ఇంతింతై వటుడింతై అన్నట్టు నేటి యువతని భ్రష్టుపట్టిస్తున్నాయి” ఆగాడు.


వెనక వరుస నుంచి ఈలలు – కేకలు విన్పించాయి.

“నాకు తెలుసు ‘ప్రేమ’ని కూడా దుష్టశక్తిగా అభివర్ణించానేగా? మీ నిరసన? ఆలోచించండి... ప్రేమ అనేది ఎలా వుండాలి? చల్లగా, శాంతిగా, మనసుని రాగప్లావితం చేసి సేదతీర్చాలి. ఎదుటివాళ్ల జీవితంలో వెన్నెల నింపాలి. అప్పుడే దానికి ఔన్నత్యం వుంటుంది. ఇప్పుడలాంటి ప్రేమ ఎక్కడైనా వుందా? ప్రేమకి అర్థం మారిపోయింది. విద్యాలయాలకీ అర్థం మారిపోయింది. ఇప్పుడున్నది ప్రేమ కాదు. ఉన్మాదం. తన ఇష్టం తప్ప ఎదుటివాళ్ల ఇష్టానికి ప్రాధాన్యత లేదు. తనకు దక్కకపోతే ఎవరికీ దక్కకూడదు. అసలీ ప్రపంచంలోనే మిగలకూడదన్నంత ఉన్మాదం... ఇదొక ముసుగు. ఇదొక సెక్స్‌కి వేసిన బురఖా...”

వెనక వరసలో మళ్లీ గొంతులు విన్పించాయి.

“ఏవిటిది! ఈయనేం చెప్పాలనుకుంటున్నాడు? బండి పట్టాలు తప్పినట్లుంది?” అన్నది లాలిత్య.

“ప్రస్తుత సమాజంలో వెర్రితలలు వేస్తున్న జాడ్యాన్ని బాగానే ఎనలైజ్ చేస్తున్నాడు. కానీ...



## అందరి కళ్ళూ అక్కడే ఎందుకు?

సెక్స్‌బాంబ్ మల్లికా దృష్టిలో అద్భుతమైన సెక్సీ స్టార్ ఎవరో తెల్సా? జీనత్ అమన్. జీనత్ పేరు చెబితేనే మల్లికా పొంగిపోతుంది. అసలు జీనత్ తర్వాత మరొకరు ఫీల్డ్‌లోనే లేదు పొమ్మంటోంది. జీనత్ ధరించిన లాంటి బట్టలు వేసుకునే ధైర్యం ఎవరికుందో చెప్పమంటోంది (ఇప్పుడు తను వేసుకునే బట్టల మాటేమిటంట?) జీనత్‌ది అసలు సిసలయిన ఇండియన్ బాడీ అంటూ తెగ పొగిడేస్తోంది. జీనత్ తర్వాత అంత రేంజ్‌లోనూ అందాలు చూపిస్తున్న ఘనత నీదే కదా అని అంటే తెగ ఫీలయిపోతుంది మల్లిక. నేను కళ్ళూ చూపిస్తా, కాళ్ళు చూపిస్తాను కదా.. మీ అందరి దృష్టి మరి నా క్లీవేజ్ మీదే ఎందుకంటూ బేలగా అడుగుతోంది. పాపం. అమాయకురాలు. మల్లిక అడుగుతున్నదాంట్లో న్యాయం లేదంటారా చెప్పండి. అందుకే మల్లికను ముద్దుగా గుండెలు తీసిన బంటు అని పిలుస్తారు అందరూ. అన్యాయం అంటారా?!

ఇది సంస్కరణ సభ కాదు. సాహిత్య సభ కదా? ఆవేశంలో వున్నాడు. ఫర్వాలేదు. తెలుసుకుంటాడులే!''

''సారీ... అప్రస్తుత ప్రసంగం చేస్తున్నానని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. కానీ... ఇది అప్రస్తుతం కాదు. సామాజిక స్పృహతో – మితిమీరుతున్న క్రౌర్యాన్ని అరిగించుకోలేక ఆవేదనతో... ఆలోచించే దిశగా పయనిస్తారనే ఆశతో అంటున్న మాటలివి. అదీకాక మనిషి జీవితంలోని అనేక కోణాల్ని చీకటివైనా సరే... 'రవి కాంచనిచో... కవి గాంచును' అన్నారు. కవైనవాడు అన్నిటినీ దర్శించాలి... స్పర్శించాలి. అందుకే ఇలా బహిర్గతమయ్యాను. ఈ సభలో వాళ్లంతా ఎంతో సంస్కారవంతులని నాకు తెలుసు. విద్య నుంచి విజ్ఞానం, వివేకం వచ్చినట్లుగా సాహిత్య పఠనం వల్ల సభ్యత – సంస్కారం వస్తాయి. అసలైన రచయిత సమాజ స్వరూప స్వభావాల్ని తనదైన బాణిలో తేటతెల్లం చేయాలి. అది బాధ్యత. నావంత బాధ్యతని సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నానని సవినయంగా మనవి చేస్తున్నాను. మరొకమారు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ... సెలవు తీసుకుంటున్నాను!'' ముగించాడు.

సభ ముగిసింది. జనం పలచబడ్డారు. కొంతమంది సంకర్షణ గారి దగ్గర ఆటోగ్రాఫ్‌లు తీసుకుంటున్నారు. శశాంక, లాలిత్య కూడా వేదిక పైకి వెళ్లి నిలబడ్డారు.

''నమస్కారం సార్!'' అన్నాడు శశాంక.

''నమస్కారం...'' అని ఏం కావాలి? అన్నట్లుగా చూశారాయన.

''మీ ప్రసంగం బావుంది. ముఖ్యంగా ఇవాళ్టి జనరేషన్‌పై మీ కామెంట్..''

ఆయనలో కొత్త ఉత్సాహం తొంగిచూసింది. కుర్చీలు చూపిస్తూ – ''కూర్చోండి... ఎక్కడ్నించి వచ్చారు? ఏం చేస్తున్నారు?'' అంటూ ప్రశ్నించాడు.

ఇద్దరూ పరిచయం చేసుకున్నారు – కూర్చున్నాక.

''ఈ కంప్యూటర్ యుగంలో మీలాంటి పిన్నవయస్కులు సాహిత్యాభిలాష కలిగి వుండడం ఎంతో అభినందించాల్సిన విషయం. మంచి అభిరుచి'' అంటూ మెచ్చుకున్నాడు.

''మా తల్లిదండ్రులకు పఠనాసక్తి వుండడం వల్ల చిన్నసైజు లైబ్రరీ మా ఇంట్లో ఏర్పడింది. ఆ వాతావరణ ప్రభావం నాపై వుండి వుండొచ్చు'' అన్నాడు శశాంక – జాగ్రత్తగా తెలుగులోనే మాట్లాడాలని ప్రయత్నిస్తూ.

''దట్స్ గుడ్. నిజానికి వారసత్వంగా పిల్లలకిచ్చే విలువైన ఆస్తి మంచి సాహిత్యమే. డబ్బు ఎవరైనా – ఎలాగైనా సంపాదించవచ్చు. కానీ ఈ సాహిత్యాభిలాషకి మాత్రం కొంత జన్మసంస్కారం వుండాలి. అలాంటి విలువల్ని మీకందించిన మీ పేరెంట్స్‌ని అభినందించాలి.''

''థాంక్స్. ముఖ్యంగా మిమ్మల్నో విషయం అడగాలని వచ్చాను''

''నిస్సంకోచంగా అడగండి. నాకు తెల్సినంతవరకు చెప్తాను.''

''ఇంతకుముందు మీ ప్రసంగంలో సభనుద్దేశించి ఓ ప్రశ్నను సంధించారు. అది నేటి సాహిత్యం సమాజాన్ని ఎటు తీసుకెళ్తోంది? ఔన్నత్యానికా? అధోగతికా? అని! అంటే సమాజంపై సాహిత్యం అంత ప్రభావం చూపిస్తుందా?''

''ప్రభావం వుంటుంది. చాలా వుంటుంది. నాకు తెలిసి అలా ఎంతోమంది సాహిత్యం వల్ల గొంగళి పురుగు దశ నుంచి సీతాకోక చిలుకలా జీవితాన్ని మలుచుకోవడం చూశాను. మూఢనమ్మకాలు, ఆచారాల్ని వ్యతిరేకించి అభ్యుదయపథంలో అడుగుపెట్టినవాళ్లూ వున్నారు. ఆత్మాభిమానం మర్చిపోయి, ఎదుటి మనిషి దౌష్ట్యానికి బలవుతూ – వాళ్లకు అడుగులకు మడుగులొత్తుతూ కుక్క కంటే హీనంగా బ్రతకడంలో అర్థంలేదని గ్రహించి వ్యక్తిత్వం సంతరించుకుని, పోరాడి గెలిచినవాళ్లనీ చూశాను. ఇక విప్లవ సాహిత్యం, దళిత సాహిత్యం, స్త్రీవాద సాహిత్యం... ఇలా ఎన్నో పాఠకుల మనోభావాలపై గాఢముద్రనే వేశాయి. ఇదెవరూ కాదలేనని సత్యం.''

''కానీ మీ ప్రశ్నలో ఏదో శ్లేష...''

''శ్లేష ఏముంది? స్పష్టంగానే చెప్పానే! సమాజం ఎడల బాధ్యతగల రచయిత ఎప్పుడూ సగటు మనిషిలోని బలహీనతల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చెయ్యడు. సమస్య... దానివల్ల పీడించబడుతున్న విధానం... తెలివిగా పరిష్కరించుకునే మార్గాలు... 'అవును.. ఇలా చేస్తే బావుంటుంది.. ఇదే కరెక్ట్' అన్పించేంత సమర్థవంతంగా చెప్పగలగాలి''

''కానీ... 'లోకోభిన్నరుచిః' అన్నారు. ఒక్కో రచయితకు ఒక్కో విషయంపై అభిమానం వుండొచ్చు కదా? రచయిత కూడా మనిషే కదా? 'హాస్యం, శృంగారం, కరుణ... ఇలా నవరసాల్లో ఏదైనా కావచ్చు. ఇందాక మీరు అన్నట్లు 'కాదేదీ కవితకనర్హం'. అలాంటప్పుడు... రచన ఇలాగే వుండాలి అని స్థిరీకరించడం సబబేనా?'' అన్నాడు శశాంక.

సంకర్షణ గారు ఒక్కక్షణం మౌనంగా ఏదో ఆలోచించి – తర్వాత అన్నారు.

"నా మాటల్ని మీరు సరిగా అర్థం చేసుకోలేదనిపిస్తోంది. అభిమానం కానీ, ఆసక్తిగానీ వుంది కదా అని సామాజిక రుగ్మతల్ని సమర్థించకూడదు కదా? చెడుని చెడుగానే వుంచాలి. అటువైపు ఆకర్షింపబడనీయకూడదు. గూండాయిజాన్ని – నేరప్రవృత్తిని సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ చేసి అదే హీరోయిజం అనేలా మలిచి, చివరి నాలుగు నీతుల్ని చెప్తే ఏం ప్రయోజనం? ఎంత కరడుకట్టిన మోసగాడైతే అంత పాపులారిటీ అన్నట్టుగా ఇవాళ మీడియా వాళ్లూ ప్రవర్తిస్తున్నారు. చిత్రాలూ నిర్మిస్తున్నారు. ఇక రచయితలు కూడా ఆ పంథాన్నే అనుసరిస్తే – నేరాలనేవి, ఘోరాలనేవి మన నిత్య జీవితంలో ఒక భాగంగా భావించే ప్రమాదం వుంది. అందుకే విషయం ఏదైనా కావచ్చు. దాన్ని మానవతా విలువల్ని దిగజార్చకుండా ఉన్నత భావాల్ని, సంస్కారాన్ని ప్రేరేపించేదిగా వుండాలనేది నా అభిప్రాయం."

"చాలా మంచి వివరణఇచ్చారు. నాది మరో సందేహం సార్.." అని ఆగాడు శశాంక. ఇద్దరి మాటల్నీ శ్రద్ధగా వింటోంది లాలిత్య.

"అడగండి!" అన్నారు సంకర్షణ.

"ప్రస్తుతం మనిషి జీవితంలో సాహిత్యం చిన్నదైపోతుందేమో అన్పిస్తోంది. విద్యావిధానంలో పోటీతత్వంవల్లా – విదేశాలపై వ్యామోహం పెరగడం వల్లా – వినోద సాధనాలు అనేకం అందుబాటులోకి రావడం వల్లా – మనిషిలోని భావుకత మసకేసిపోతోందనిపిస్తోంది. క్రమంగా సాహిత్యం తన ఆకర్షణని కోల్పోతుందా?"

"పొరపాటు. మీరన్నట్టు ఎన్ని వ్యామోహాలు ప్రలోభపెట్టినా – సృజనాత్మక సాహిత్యానికి మరణం వుండదు. మనకు తెలియకుండానే మన జీవితాల్లో మమేకం అయివుంది. ఆలోచిస్తే ఎందులో లేదు? సినిమా గానీ – టి.వి.గానీ పల్లెపదాలు... జానపదాలు.. ఇలా అన్నిట్లో అన్నిటినీ పెనవేసుకుని వుంది. ఎంత యాంత్రికమైన జీవితమైనా – మనసు – స్పందన వున్నంతకాలం సాహిత్యం విలువ తగ్గదు. రూపం మారొచ్చు... అంతే!"

అప్పటిదాకా వాళ్ల మాటలు వింటూ మౌనంగా కూర్చున్న లాలిత్య అంది –

"రూపం మారటం అంటే ఆధునికతని సంతరించుకోవటమా? భాష, భావం రూపాంతరం చెందితే దానిలో ఆత్మ వుంటుందంటారా? ఇలా ఎందుకడుగుతున్నానంటే తెలుగు సంప్రదాయం, సంస్కృతి మనకు పండగలప్పుడు గానీ గుర్తుకు రావడం లేదు. పూర్తిగా అని చెప్పలేను గానీ చాలామటుకు విదేశీ సంస్కృతి ప్రస్తుతం విస్తరిస్తోంది. వేషం, భాష... అలవాట్లు.. అన్నిటా! అలాగే... వార్తాపత్రికలు గానీ – వారపత్రికలు గానీ అవి కూడా రూపురేఖలు మార్చుకున్నాయి. చాలామంది కేవలం సినిమా వార్తలకోసమే పత్రికల్ని కొని చదవడం నేనెరుగుదును. ఇంగ్లీషు మీడియం చదువులు తెలుగును దూరం చేస్తున్నాయి. ఒకప్పటి కథాసరిత్సాగరం కాశీమజిలీ కథల్లాంటివి కంచికి చేరినయ్. ఇంక రాబోయే తరానికి తెలుగు కథ ప్రశ్నార్థకమే అన్పిస్తోంది!"

"మార్పు అనేది కాలప్రవాహంలో ఎంతో సహజమైంది. ఎవరూ నివారించలేనిది. ఇది మనకు ఇప్పటికే స్పష్టమైంది. మన పూర్వీకుల భాష మనకుందా? గ్రాంథికంలోంచి వ్యావహారికంలోకొచ్చాము. ఇంకా మార్పులు – చేర్పులు జరుగుతూనే వుంటాయి. తప్పదు! ఇకపోతే తెలుగు ఏమైపోతుందో అని కదా మీ బాధ? ఇందుకు ఏ ఒక్కరినో తప్పుపట్టలేం. 'తిలా పాపం తలాపిడికెడు' అన్నట్లుగా అందరిలోనూ ఉపేక్ష రూపంలో ఉపద్రవం పొంచివుంది. అంతెందుకు? మీ పిల్లల్ని మీరేం చేయాలనుకుంటున్నారు? ఇంజనీర్లా? డాక్టర్లా? అలా కాక కేవలం తెలుగు మీడియంలోనే చదివిస్తూ ఇంగ్లీషుని పరిమితం చేయగలరా? లేరు... అవునా?"

"మీరు చెప్పేది కరెక్టే గానీ ఆంగ్లం అంతర్జాతీయ భాష కదా! తెలుగు కావ్యాల్నీ – ప్రబంధాల్నీ అభిమానించవచ్చు. కానీ అదే జీవితం అనుకుంటే మన ఇంటి గడప కూడా మనం దాటలేం కదా? అంతెందుకు మనం ఇప్పుడు మాట్లాడుకునే మాటల్లో కూడా ఎన్నో ఆంగ్ల పదాలు దొర్లాయి. అంతగా కలిసిపోయిన దానిని ఎలా ఆపగలం?" అన్నాడు శశాంక.

సంకర్షణ గారు 'ఇది ఇంతే' అన్నట్లుగా నవ్వి వూరుకున్నారు.

శశాంక మళ్లీ తనే అన్నాడు.

"సార్... యాభై –అరవై ఏళ్లక్రితం వచ్చిన సాహిత్యాన్నే మనం ఇప్పటికీ గర్వంగా చెప్పుకుంటూ ఉత్తమ విలువలున్నవిగా భావిస్తున్నాం. ఆ రచయితల్ని నవయుగ వైతాళికులుగా గౌరవిస్తున్నాం. అలాగే భవిష్యత్ తరాలకు మన సమకాలీన రచయితలు ఏమన్నా చేయగలుగుతున్నారా?"

"చేయటం లేదని ఎందుకనుకుంటున్నారు? మీ దృష్టికి రానంతమాత్రాన లేరని ఎందుకనుకోవాలి? ప్రతి రచనా చదవండి. శోధించండి. జల్లెడ పట్టి ఆణిముత్యాల్ని ఏరండి. వాటిల్లోని వైశిష్ట్యాన్ని అభినందించండి. ఇంకా ఇంకా అలాంటి రచనలు రావాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపండి. ప్రోత్సహించండి. అప్పటికీ ఇప్పటికీ ఒకటే తేడా. స్పందన. అప్పట్లో జనానికి పఠనాసక్తి తప్ప మరో వ్యాపకం లేదు. శ్రద్ధగా చదివి – ప్రశంసలో – విమర్శలో గుప్పించేవాళ్లు. రచయితలు కూడా పోటాపోటీగా తలపడేవారు. అందుకే పత్రికలు అప్పట్లో మూడు పూలు ఆరు కాయలుగా వర్థిల్లాయి. ఇప్పటి పరిస్థితి గురించి చాలామటుకు మీరే చెప్పారు. ఆదరణ తగ్గిపోతోందని. నా ఉద్దేశంలో ఇది తాత్కాలికం. మళ్లీ మంచిరోజులు వస్తాయి. సాహిత్యానికి ఎనలేని వైభవం వస్తుంది. మనిషి కృత్రిమత్వంలో ఎక్కువసేపు వుండలేడు – ఊపిరి ఆడదు కనుక. జీవం, పచ్చదనం... తనవి అనుకునే అనుభూతులుండాలి. రొదల సొదల ప్రవాహంలో కొట్టుకుపోయే వాడికి ప్రశాంత తీరం చేరితే కలిగే ఆనందం అనుభవానికి వస్తే తెలుస్తుంది. నా ఈ కథా సంపుటిలో కొంత ఈ విషయాన్నే స్పృశించాను. మీరూ చదివి అభిప్రాయం చెప్పండి!" అంటూ ఓ కాపీ ఇచ్చాడు.

ఇంతలో అసోసియేషన్ మెంబర్ వచ్చి "సార్! కారు రెడీగా వుంది!" అన్నాడు సంకర్షణ గారితో.

"చాలా ధన్యవాదాలు. మీ అమూల్యమైన అభిప్రాయాల్ని – సమయాన్ని మాకిచ్చినందుకు!" అంటూ.కరచాలనం చేశాడు శశాంక.

"నాకూ చాలా సంతోషంగా వుంది. ఇంత ఆసక్తిగా – సాహిత్యం పట్ల బాధ్యతగా మాట్లాడేవాళ్లు చాలా అరుదు. వీలు కుదిరితే మనం మళ్లీ తీరిగ్గా మాట్లాడుకుందాం" అంటూ వీడ్కోలు తీసుకున్నారు సంకర్షణ.

ఇద్దరూ ఇంటిముఖం పట్టారు.

"ఇవాళ సినిమా ప్రోగ్రాం మిస్సయ్యాం!" అంది లాలిత్య.

"వెళ్లకపోవటమే మంచిదయింది. ఓ మంచి సాయంత్రాన్ని పోగొట్టుకుని వుండేవాళ్లం" అన్నాడు శశాంక.

